# ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజల హర్షం
- నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు సంబురాలు

బాలానగర్/మియాపూర్ అక్టోబర్ 15 : బీఆర్‌ఎస్‌పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయడం పట్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలను పరిగణలోకి తీసుకొని ఎన్నికల మ్యానిఫెస్టో తయారు చేయడం హర్షణీయని వారు పేర్కొన్నారు. మహిళలకు, యువతకు, దివ్యాంగులకు పెద్దపీట వేస్తూ మ్యానిఫెస్టో తయారు చేయడం శుభదాయకం అన్నారు. అనంతరం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు, పార్టీ శ్రేణులు


ఆల్విన్ కాలనీ డివిజన్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రామకృష్ణ గౌడ్, పార్టీ శ్రేణులు


బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో విడుదల చేయడం పట్ల బాలానగర్‌లో సంబురాలు జరుపుకుంటున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, పార్టీ నేతలు

## షార్ట్ సర్క్యూట్‌తో కిరాణం షాపు దగ్ధం

### చికిత్స పొందుతూ దంపతుల మృతి

మూసాపేట, అక్టోబర్15: షార్ట్ సర్క్యూట్‌తో కిరాణం షాపులో మంటలు అంటుకోవడం ముగ్గురు గాయాలపాలయ్యారు. వారిని దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. ఎస్సై ప్రేమ్‌సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేటకు చెందిన శ్రీరాములు యాదవ్(49) స్వప్న(39) దంపతులు యాదవబస్తీలో నివాసం ఉంటూ.. గూడ్స్‌షెడ్ రోడ్డులో కిరాణం షాపు నిర్వహిస్తున్నారు. శ్రీరాములు దివ్యాంగుడు. ఆదివారం తన కిరాణం షాపులో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. షాపులో ఉన్న శ్రీరాములు తల్లి అండాలు(75)తో పాటు శ్రీరాములు, స్వప్నకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శ్రీరాములు, స్వప్న దంపతులు మృతిచెందారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నేడు విద్యుత్ లైన్లకు మరమ్మతులు

బాలానగర్, అక్టోబర్ 15 : 11 కేవీ ఫీడర్స్ పరిధిలోని పలు ప్రాంతాలలోవిద్యుత్ లైన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని బోయిన్‌పల్లి డివిజనల్ ఇంజినీర్ భిక్షపతి సూచనల మేరకు సెంట్రల్ బ్రేక్‌డౌన్ ఏడీఈ (సీబీడీ ఏడీఈ) పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 11కేవీ పంప్‌హౌస్ ఫీడర్ పరిధిలోని పంప్‌హౌస్ ప్రాంతంలో ఉదయం 10 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. బాలానగర్ టెక్నో ఫీడర్ పరిధిలోని బాలానగర్, ఐడీపీఎల్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.

## బతుకమ్మ సంబురాలు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 15 : కూకట్‌పల్లిలో బతుకమ్మ సంబురాలు కోలాహలంగా సాగుతున్నాయి. కూకట్‌పల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో మహిళలు భారీ బతుకమ్మలను తీసుకొచ్చి.. 'శ్రీరామ రామ ఉయ్యాలో.. జయరామరామ ఉయ్యాలో..' అనే పాటలతో సందడి చేశారు. మహిళలు, యువతులు రంగు రంగుల పూలతో తయారు చేసిన బతుకమ్మలను తీసుకొచ్చి సెల్ఫీలు, ఫొటోలు దిగుతూ సందడి చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ, మూసాపేట, బాలాజీనగర్ ప్రాంతాల్లో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మలను రంగధాముని చెరువులో నిమజ్జనం చేశారు.


బతుకమ్మ ఆడుతున్న మహిళలు









## అమ్మవారికి ప్రత్యేక పూజలు


ఫతేనగర్ జవహర్‌నగర్‌కాలనీలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు


మోతీనగర్ ప్రాంతంలోని శ్రీశారద శృంగేరి శంఖరమఠంలో


కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ కనకదుర్గా దేవాలయంలో


మూసాపేట రేణుక ఎల్లమ్మ ఆలయంలో..

## కృష్ణారావుదే హ్యాట్రిక్ విజయం


కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 15 : కూకట్‌పల్లి డివిజన్‌లో ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరించి, ఆదర్శవంతంగా అభివృద్ధి చేసిన మాధవరం కృష్ణారావు ఎమ్మెల్యేగా మూడోసారి గెలిపించుకోవాలని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి ఎన్విరాల్‌మెంట్ పార్కులోని కమ్యూనిటీహాల్‌లో కాలనీవాసులతో కార్పొరేటర్ సమావేశమయ్యారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంతోష్, కార్యదర్శి ప్రభాకర్, కాలనీవాసులు, బీఆర్‌ఎస్ పార్టీ నేతలున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు


మూసాపేటలో డీఎంహెచ్‌వో రామ్‌కుమార్‌ను సన్మానిస్తున్న మెడికల్ ఆఫీసర్ మౌనిక, సిబ్బంది

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 15 : కాలనీలు, బస్తీలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కూకట్‌పల్లి జోన్ డీఎంహెచ్‌వో రామ్‌కుమార్ అన్నారు. ఆదివారం మూసాపేట యూపీహెచ్‌సీ సెంటర్‌ను డీఎంహెచ్‌వో రామ్‌కుమార్ పరిశీలించగా.. మెడికల్ ఆఫీసర్ మౌనిక ఆధ్వర్యంలో సిబ్బంది డీఎంహెచ్‌వోను సన్మానించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్య సేవలందించే దిశగా డాక్టర్లు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. సీజనల్ వ్యాధులతో పాటు పేదలు ఎదుర్కొంటున్న జబ్బులను ఎప్పటికప్పుడు గుర్తించాలని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలు, ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానలలో అందుతున్న వైద్య సేవలపై ప్రజలక వివరించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్‌కు దీటుగా వైద్య సేవలందుతున్నాయని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



కేపీహెచ్‌బీ కాలనీలో 'ఆర్ఏడబ్ల్యూ ఎన్‌టీఆర్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేశారు. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తారకమంత్రం అనే కార్యక్రమంలో భాగంగా నగరంలోని పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా కార్మికులందరికీ దుస్తులను అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ సాయిరూప్, అట్లూరి దీపక్, రామకృష్ణ, స్నేహ, శివకృష్ణ, శివచరణ్, తిరుపతి, సురేశ్, ప్రభాకర్ తదితరులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 15

## వెస్లీ టీచర్స్‌కాలనీ అభివృద్ధికి రాజీలేని కృషి


వెస్లీ టీచర్స్‌కాలనీ వాసులతో చర్చిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

బాలానగర్, అక్టోబర్ 15 : వెస్లీ టీచర్స్‌కాలనీ అభివృద్ధికి రాజీలేని కృషి చేస్తానని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. ఆదివారం కార్పొరేటర్ నర్సింహయాదవ్ వెస్లీ టీచర్స్‌కాలనీలో పర్యటించి కాలనీ వాసులకు కలిశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ కాలనీలో ఊహించని అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేయడంలో మాధవరం ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహయాదవ్‌లు కీలకంగా వ్యవహరించినందున ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, కౌసల్యా యాదవ్, రాధా, సుమిత్ర, భాగ్యమ్మ, సత్యనారాయణ, శ్రీనివాస్‌రావు, చంద్రశేఖర్, మల్లేశ్ యాదవ్, బుర్రి యాదగిరి, చందు యాదవ్ పాల్గొన్నారు.